కరోనాతో కలెక్టర్ పిఎ మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరోనా సెకండ్‌వేవ్ విజృంభిస్తుండటంతో అనేక కుటుంబాల్లో విషాదం చోటుచేసుకుంటుంది. ఆస్పత్రులకు తరలించే లోపలే మరికొందరు మరణిస్తుండటం కలిచివేస్తోంది. ఇలాంటి ఘటనలే నారాయణపేట, మెదక్ జిల్లాల్లో జరిగాయి. నారాయణపేట కలెక్టర్ హరిచందన పర్సనల్ సెక్రటరీ ఎంబి నారాయణరావు (53) కరోనాతో మరణించార. కొన్ని రోజుల కిందట అస్వస్థతకు గురవడంతో వైద్య పరీక్షలు చేయించుకోగా కరోనా పాజిటివ్ తేలింది. చికిత్స కోసం మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రిలో చేరారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించి గురువారం అర్ధరాత్రి మృతిచెందినట్టు గాంధీ ఆస్పత్రి డాక్టర్లు ధృవీకరించారు. నారాయణరావు మృతి పట్ల కలెక్టర్ హరిచందన దాసరి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కరోనా సోకిన ఓ మహిళను హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించింది. మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ సఫియా (35) పన్నెండు రోజుల కిందట కరోనా టెస్ట్ చేయించుకోగా పాజిటివ్ వచ్చింది. అప్పట్నుంచి ఆమె హోం ఐసోలేషన్‌లో ఉంటూ చికిత్స పొందుతుంది. శుక్రవారం ఉదయం అకస్మాత్తుగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఏర్పడటంతో కుటుంబసభ్యులు ఆమెను నార్సింగ్ మండలంలోని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో అక్కడి డాక్టర్లు హైదరాబాద్ తీసుకువెళ్లాలని చెప్పగా ఆటోలో తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ఆమె మృతిచెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.

FUTURE GENERALI
TOTAL INSURANCE SOLUTIONS

ఫిర్యాదుల పరిష్కారానికి 'కంప్లైంట్స్ డాష్బోర్డ్'

ఎఫ్‌జిఐఎల్ఐ వెల్లడి

ముంబయి : ఖాతాదారుల ఫిర్యాదులను తగ్గించాలనే ఉద్దేశ్యంతో కొత్తగా 'కంప్లైంట్స్ డాష్బోర్డ్'ను ఏర్పాటు చేసినట్లు ఫ్యూచర్ జనరల్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్ (ఎఫ్‌జిఐఎల్ఐ) తెలిపింది. వినియోగదారుల సంతృప్తి మెరుగుపరచాలనే ఉద్దేశ్యంతో దీన్ని అందుబాటులోకి తెచ్చామని ఆ సంస్థ పేర్కొంది. దీంతో భవిష్యత్తులో ఫిర్యాదులు తగ్గనున్నాయని విశ్వాసం వ్యక్తం చేసింది. ఇది తమ సేల్స్ టీమ్ వేగంగా, సమర్థవంతమైన పద్ధతిలో ఫిర్యాదులను గుర్తించడానికి, పరిష్కరించడానికి దోహదం చేయనుందని ఆ సంస్థ చీఫ్ రిస్కు ఆఫీసర్ బికాస్ చౌదరీ పేర్కొన్నారు.

రాజధానిలో తగ్గిన నిర్మాణ ప్రాజెక్టులు

జెఎల్ఎల్ రిపోర్ట్

హైదరాబాద్ : గతేడాదితో పోల్చితే ప్రస్తుత ఏడాది జనవరి నుంచి మార్చితో ముగిసిన త్రైమాసికంలో హైదరాబాద్‌లో కొత్త నిర్మాణ ప్రాజెక్టుల సంఖ్య 17 శాతం మేర తగ్గిందని ప్రముఖ రియల్‌ఎస్టేట్ కన్సల్టింగ్, పరిశోధన సంస్థ జెఎల్ఎల్ పేర్కొంది. అయినప్పటికీ 2020 మొదటి మూడు త్రైమాసికాలతో పోల్చితే నగరంలో ప్రారంభమైన కొత్త ప్రాజెక్టుల సంఖ్య ఎక్కువగానే ఉన్నాయని తెలిపింది. నివాస సముదాయాల యూనిట్ల విక్రయాలు 4శాతం వద్ధిని నమోదు చేయగా.. విక్రయాల పరిమాణం మాత్రం 2019 తరహాలో గరిష్ట స్థాయికి చేరుకోలేదని పేర్కొంది. డిమాండ్ స్థాయిని మెరుగుపరచడం, తక్కువ పెట్టుబడిని కలిగి ఉన్న రెడీ టూ మూవ్ ప్రాజెక్టుల ధరలు నగరంలో స్థిరంగా ఉన్నాయని జెఎల్ఎల్ తెలుగు రాష్ట్రాల విభాగాధిపతి సందీప్ పట్నాయక్ పేర్కొన్నారు.

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE : CITY CIVIL COURTS : AT HYDERABAD.
I.A. No.209 OF 2018
IN
O.S. No.682 OF 2016

Between:-
Mr. N. Bhikamlal
Petitioner/PLAINTIFF
A N D

SangamNarsinghRao
Died as per LRs
. Respondent/DEFENDANTS

To,
(1).SangamSunitha,
W/o. Late SangamNarsinghRao,
Aged about : 45 Years, Occ.: Housewife,
(2).SangamNandini,
D/o. Late SangamNarsinghRao,
Aged about : 19 Years, Occ.: Student,
(3).SangamGopi,
S/o. Late SangamNarsinghRao,
Aged about : 15 Years, Occ. : Student,
Being Minor rep. by its natural Guardian Sangam Sunitha, W/o. Late SangamNarsinghRao,Aged about : 45 Years, Occ.: Housewife,
(All R/o. H.No. 13-3-595/A/1/13, Durga Nagar, Jiyaguda, Hyderabad.)

Please take notice that the above mentioned Petitioner/Plaintiff filed above I.A. No. 209 of 2018 in O.S. No. 682 of 2016 to bring you as the legal heirs of Defendant i.e. SangamNarsingRao and the matter is posted for your appearance on 30-04-2021. Therefore, make it convenient to appear before the above said Hon'ble Court on 30-04-2021 at 10-30 a.m. either in person or through counsel or else the matter will be heard as per law in your absence

// BY THE ORDER OF THE HON'BLE COURT //
Sd/-
M. SRINIVAS, Advocate
SRT-270, Jawahar Nagar,
Chikkadpally, Hyderabad - 500 020.
Cell : 9866698870

చైతన్యంతోనే కోవిడ్‌ను నిరోధించగలం

- అవగాహన, జాగ్రత్తలు కీలకం
- విసిలు, విద్యాశాఖాధికారులతో గవర్నర్

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కోవిడ్ నివారణ పద్ధతులు, వ్యాక్సినేషన్‌పై మరింత అవగాహన పెరగాల్సిన అవసరముందని, అందుకోసం జాతీయ సేవా పథకం, జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల సేవలు వినియోగించుకోవాలని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు (విసి), విద్యాశాఖ ఉన్నతాధికారులతో శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో కోవిడ్ ఉధృతమవుతున్న నేపథ్యంలో, ప్రజల్లో మంచి అవగాహన, చైతన్యం కలిగించడం అత్యంత ఆవశ్యకమని సూచించారు. ప్రజలు సరైన విధంగా మాస్కులు ధరించడం, భౌతికదూరం పాటించడం, గుంపులుగా గుమిగూడకుండా ఉండటం వంటివి కోవిడ్ నివారణ, నియంత్రణలో అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రజా చైతన్యంతోనే కోవిడ్ లాంటి మహమ్మారిని నిరోధించగలమని, వారి ప్రాణాలను కాపాడగలమని తెలిపారు. ప్రతి వర్సిటీలోని ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు, జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ వాలంటీర్ల సేవలను ఈ దిశగా తగు జాగ్రత్తలతో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్ని వెంటిలేటర్లు తయారుచేసినా, ఎన్ని మంచి మందులు తయారుచేసినా, ఆక్సిజన్ సరఫరా పెంచినప్పటికీ చైతన్యవంతమైన ప్రజలే సరైన ముందు జాగ్రత్తలతో కోవిడ్‌ను నివారించగలరని ఆమె వివరించారు. కోవిడ్ బారిన పడుతున్న వారిలో దాదాపు 40 శాతం మంది యువకులే ఉండడం బాధను కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా వర్సిటీల్లో విసిలు విద్యార్థులు, వాలంటీర్లతో సామాజిక మాధ్యమాలు, ఇతర పద్ధతుల ద్వారా చైతన్యం కలిగించడానికి ప్రయత్నించాలని, వినూత్న పద్ధతులు అవలంబించేలా ప్రోత్సహించాలని కోరారు. అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది అందరూ వ్యాక్సిన్ తీసుకోవాలని, ఈ దిశగా అధికారులు అందరూ శ్రద్ధ చూపాలని ఆదేశించారు. వచ్చేనెల ఒకటో తేదీ నుంచి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరికీ వ్యాక్సిన్ ఇవ్వనున్న దృష్ట్యా అర్హులైన అందరు విద్యార్థులు తీసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్సిటీల్లో ఆన్‌లైన్ తరగతులు, ఆన్‌లైన్ పరీక్షలు జరుగుతున్న తీరుపై సమీక్షించారు. ప్రతి వర్సిటీలో ఆన్‌లైన్ తరగతులను అందుకోలేకపోయిన విద్యార్థుల కోసం డిజిటల్ రిసోర్సెస్ సిద్ధం చేయాలని సూచించారు. పూర్వ విద్యార్థుల నెట్వర్క్‌ను రూపొందించడంతో పాటు, వారిని ఛాన్సలర్ కనెక్ట్ అల్యూమ్నీ నెట్వర్క్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్ర రామచంద్రన్ ప్రభుత్వం తరపున విద్యాసంస్థల్లో చేపట్టిన కోవిడ్ నియంత్రణా చర్యలు, ఆన్‌లైన్ విధానం విద్యా బోధనకు సంబంధించిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ విసిలు, ఐఎఎస్ అధికారులు జయేష్ రంజన్, అర్విందకుమార్, బి.జనార్ధన్‌రెడ్డి, నీతూకుమారి ప్రసాద్, వికాస్ రాజ్, రాహుల్ బొజ్జ, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, గవర్నర్ సెక్రెటరీ కె.సురేంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ మాజీ ఎమ్మెల్యే

సాయిరెడ్డి కన్నుమూత



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సాయిరెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. హుజూరాబాద్ మండలంలోని జూపాకకు చెందిన సాయిరెడ్డి 1945 జనవరి 14న జన్మించారు. వరంగల్ కలెక్టరేట్‌లో యుడిసిగా, ఏజీ ఆఫీసులో ఉద్యోగం చేస్తూ నైట్ కాలేజీలో ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. కొంతకాలం రిజర్వు బ్యాంకులో ఉద్యోగం చేశారు. 1972లో జూపాక సర్పంచ్‌గా ఎన్నికైన ఆయన.. 1974, 1981లో హుజూరాబాద్ సమితి అధ్యక్షుడిగా రెండుసార్లు పని చేశారు. 1982లో కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మెన్‌గా, 1989లో హుజూరాబాద్ నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గెలుపొందారు. ఆ తరువాత కమలాపూర్, హుజూరాబాద్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2018లో టిఆర్ఎస్‌లో చేరారు. అప్పటి నుంచి ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. సాయిరెడ్డి మృతి పట్ల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ సంతాపం తెలిపారు. సాయిరెడ్డి అంత్యక్రియలు శనివారం జూపాకలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

కెటిఆర్‌కు కరోనా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

టిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి కెటిఆర్‌కు కరోనా సోకింది. పరీక్షల్లో తనకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అయినట్లు ట్విటర్ ద్వారా ఆయన వెల్లడించారు. స్వల్ప లక్షణాలు ఉండటంతో హోం ఐసోలేషన్‌లో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇటీవల తనను కలిసి వారంతా పరీక్షలు చేయించుకోవాలని.. కోవిడ్ నిబంధనలను పాటించాలని ఆయన కోరారు. కొద్దిరోజుల క్రితమే సిఎం కెసిఆర్‌కూ కరోనా సోకింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఎర్రవల్లిలోని తన నివాసంలో సిఎం హోం ఐసోలేషన్‌లో ఉంటున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం: నవీన్ రెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభివద్ధికే పట్టం కట్టాలని ఎన్ఆర్ఐ టిఆర్ఎస్ యుకె ఉపాధ్యక్షుడు నవీన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రాష్ట్రంలో ఏప్రిల్ 30న గ్రేటర్ వరంగల్, ఖమ్మం కార్పోరేషన్లతో పాటు సిద్దిపేట, అచ్చంపేట, నకిరేకల్, జడ్చర్ల, కొత్తూరు మున్సిపాలిటీలకు జరగబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కరోనా వ్యాధిగ్రస్తులకు జిల్లాల్లోనే వైద్యం

మంత్రి ఈటల రాజేందర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అన్ని జిల్లాల్లో కరోనా కేసులు విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా ఏ జిల్లాలోని రోగులకు ఆ జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ఈటల రాజేందర్ తెలిపారు. కరీంనగర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిసి సంక్షేమ, పౌర సరఫరా శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లు, జడ్‌పి చైర్మెన్‌లు, ఎమ్మెల్యేలు, జిల్లా వైద్యా ఆరోగ్య శాఖాధికారులతో కోవిడ్-19పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఈటల మాట్లాడుతూ.. ప్రజలు కోవిడ్ నిబంధనలను పాటిస్తూ వైరస్ కట్టడికి కృషి చేయాలని కోరారు. కరోనా రోగుల చికిత్సకు ప్రభుత్వ ఆస్పత్రులకు కావాల్సిన ఇంజక్షన్లు, మందులు, ఆక్సిజన్, బెడ్స్ సమకూర్చామని అన్నారు. కరోనా రోగులను బతికించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఈ నెల 30లోగా 45 సంవత్సరాలు పైబడిన వారందరికీ వంద శాతం వ్యాక్సినేషన్ చేయించాలన్నారు. రెండ్రోజుల్లో రెమిడెసివిర్ కొరత లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రత్యేక డాక్టర్ లేకుంటే ప్రయివేటు డాక్టర్లను నియమించి సేవలు అందించాలన్నారు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రుల్లో కనీస అవసరాలు, మ్యాన్ పవర్ కొరత లేకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ల్యాబ్‌లను ప్రారంభించాలని సూచించారు. మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. రెమిడెసివిర్, ఆక్సిజన్ పంపిణీపై ప్రత్యేక నిఘా పెట్టాలని, రాష్ట్రస్థాయిలో పంపిణీపై ప్రత్యేక లైజనింగ్ అధికారిని నియమించాలని అన్నారు. ప్రయివేటు ఆస్పత్రులు ప్రజల జీవితాలతో ఆడుకోకుండా గట్టి నిఘా పెట్టాలన్నారు. మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. టెస్టింగ్ కిట్స్ ఎక్కువగా ఇవ్వాలని, ఆక్సిజన్ సిలిండర్ సంఖ్యను పెంచాలన్నారు. ఆస్పత్రులకు కావలసిన పరికరాలను డిఎంఎఫ్‌టి నిధుల నుంచి కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు, చైర్మన్లు కనుమల్ల విజయ, దావ వసంత, పుట్ట మధుకర్, కలెక్టర్లు కే.శశాంక, జి.రవి, డాక్టర్ సంగీత సత్యనారాయణ, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, అదనపు కలెక్టర్లు, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి ఈటల రాజేందర్

చిన్న వ్యాపారాలు విలవిల

సంక్షోభంలో తయారీ

డిఅండ్‌బి రిపోర్ట్

ముంబయి : ప్రభుత్వ విధానాలకు తోడు వైరస్ సంక్షోభంతో చిరు వ్యాపారులు తీవ్రంగా ప్రభావితం అవుతున్నారు. దాదాపు 82 శాతం చిరు వ్యాపారాలు కరోనా కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నాయని డూన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ (డిఅండ్‌బి) ఓ సర్వేలో తెలిపింది. తయారీ రంగం సంక్షోభానికి గురైందని వెల్లడించింది. రూ.100-250 కోట్ల వార్షిక టర్నోవర్ కలిగిన 250కిపైగా సంస్థల అభిప్రాయాలు, వాటి ప్రస్తుత ప్రగతి ఆధారంగా ఈ రిపోర్ట్‌ను రూపొందించింది. బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల రిటైల్ రుణాలకూ కరోనా సెగ తగులుతున్నది. ఆయా రాష్ట్రాల్లో లాక్‌డౌన్ కారణంగా వసూళ్లకు ఆటంకాలు ఏర్పడటంతో ఈ సంస్థలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. సర్వేలో పాల్గొన్న వారిలో 70 శాతం అంటే మూడింట రెండొంతుల కంపెనీలు, వ్యాపార సంస్థల ప్రతినిధులు కరోనాకు ముందు ఉన్న డిమాండ్‌ను అందుకోవాలంటే ఇంకో ఏడాది కాలం పడుతుందన్నారు. మార్కెట్ అవకాశాలు పడిపోవచ్చని 42 శాతం సంస్థలు, స్థూల ఉత్పత్తి పతనం అవుతుందని 37 శాతం, నగదు లభ్యత సమస్యగా మారుతుందని 34 శాతం సంస్థలు ఆందోళన వ్యక్తం చేశాయి. మెరుగైన రుణ పరపతి వసతి కల్పించాలని మెజారిటీ సంస్థలు అభిప్రాయ పడుతున్నాయి. దేశంలోని చిన్న వ్యాపారాల రికవరీపైనే భారత వాణిజ్య సంస్థల రికవరీ ఆధారపడి ఉంటుందని డాన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ గ్లోబల్ చీఫ్ ఎకనమిస్ట్ అరుణ్ సింగ్ పేర్కొన్నారు.

భారత్‌కు ఫిచ్ ప్రతికూల రేటింగ్

కరోనా కేసుల పెరుగుదలతో స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) రికవరీలో జాప్యం జరగవచ్చని ఫిచ్ రేటింగ్ ఏజెన్సీ తెలిపింది. ప్రస్తుత ప్రస్తుతలను దృష్టిలో ఉంచుకొని భారత్‌కు ప్రతికూల సార్వభౌమ రేటింగ్ (బిబిబి-) ఇస్తున్నామని ఫిచ్ రేటింగ్స్ స్పష్టం చేసింది. అయితే ఈ రేటింగ్‌తో దేశ ఆర్థిక వ్యవస్థ గాడితప్పదని పేర్కొంది. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2021-22)లో భారత్ 12.8 శాతం వృద్ధిని సాధించే అవకాశాలున్నాయని అంచనా వేసింది. ఓ వైపు దేశంలో కరోనా దెబ్బకు పెద్ద రాష్ట్రాలన్నీ లాక్‌డౌన్, కర్ఫ్యూ నిబంధనలు పెడుతుంటే ఇంత భారీ స్థాయిలో వృద్ధి అంచనా వేయడం విస్మయానికి గురి చేస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

మూడు చక్రాల వాహనాల పంపిణీలో అక్రమాలు

విచారణకు ఎన్‌పిఆర్‌డి డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

వరంగల్ అర్బన్ జిల్లాలో వికలాంగులకు మూడు చక్రాల వాహనాల పంపిణీలో అక్రమాలు జరిగాయని, లబ్దిదారుల ఎంపికలో సంబంధిత అధికారులు పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పిఆర్‌డి) తెలంగాణ రాష్ట్ర కమిటీ శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేసింది. అనర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేసిన డిడబ్ల్యూఏ, సూపరింటెండెంట్లను సస్పెండ్ చేయాలని ఎన్‌పిఆర్‌డి అధ్యక్ష కార్యదర్శులు కె.వెంకట్, ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. వికలాంగుల సహకార సంస్థ నుంచి నిరుపేద వికలాంగులకు ప్రభుత్వం మూడు చక్రాల వాహనాల పంపిణీ కోసం నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించిందని తెలిపారు. అయితే..అనర్హులకు ఈ పరికరాలు అందుతున్నాయని పేర్కొన్నారు. దీనికి కారణం అక్రమాలకు అలవాటు పడ్డ జిల్లా అధికారులేనని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి లక్కిరెడ్డి సత్యానికి మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయించడం వెనుక వీరి హస్తం ఉందని వారు పేర్కొన్నారు. లబ్దిదారుల ఎంపికలో పారదర్శకత కోసమే ఆన్‌లైన్ విధానాన్ని అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం అనర్హులను లబ్దిదారులుగా ఎలా ఎంపిక చేస్తుందని వారు ప్రశ్నించారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకుంటే తిరస్కరిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రభుత్వ బ్యాక్‌లాగ్ ఉద్యోగ నియామకాల్లో అనర్హులు తప్పుడు సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన నిరుద్యోగ వికలాంగులకు దక్కే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

కరోనాతో 29 మంది మృతి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో రికార్డు స్థాయిలో కొత్తగా 6,206 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ శుక్రవారం హెల్త్‌బులిటెన్‌లో తెలిపింది. 29 మంది కోవిడ్ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. తాజాగా కరోనా నుంచి 3,052 మంది కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52,726 యాక్టివ్ కేసులున్నాయని వైద్య, ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపారు. గురువారం ఒకేరోజు 1,05,602 మందికి కోవిడ్ పరీక్షలు చేసినట్టు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో రోజువారీ కేసులు వెయ్యి దాటాయి. 24 గంటల్లో 1,005 కరోనా కేసులు రికార్డయ్యాయని ఆరోగ్యశాఖ తెలిపింది.

కర్ఫ్యూ అమలు చేస్తే సరిపోతుందా...

మద్యం దుకాణాలు, పబ్‌లపై ఆంక్షలేవీ..?

ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రెండో దశ కరోనా పొంచి ఉందన్న విషయం తెలిసినా ఎందుకు సిద్ధం కాలేదని హైకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. 'కరోనా రెండో దశ వ్యాప్తి చెందాక మేల్కొంటారా? రాత్రి కర్ఫ్యూ అమలు చేస్తున్నారని చెబుతున్నారు. కర్ఫ్యూ అమలు చేస్తే సరిపోతుందా? సినిమా థియేటర్లు, మద్యం దుకాణాలు, పబ్‌లపై ఆంక్షలేవి? ఎన్నికల ర్యాలీలపై ఎందుకు ఆంక్షలు విధించడం లేదు? ఏం చర్యలు తీసుకున్నారు? పెళ్లిళ్లు, అంత్యక్రియలకు ఆంక్షలున్నప్పుడు.. మరి ఎన్నికలు అతీతమా? రాష్ట్రంలో కరోనా మరణాలపై ప్రభుత్వానివి కాకిలెక్కలని ఆరోపణలున్నాయి. ఔషధాల అక్రమ విక్రయాల నియంత్రణకు ఏం చేస్తున్నారు? రెండు నెలల వ్యవధిలో నిపుణుల కమిటీ చేసిన సిఫార్సులేమిటో వెల్లడించాలి' అంటూ రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు ప్రశ్నల వర్షం కురిపించింది. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా పరీక్షలు, చికిత్సలు, నియంత్రణపై ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించిన నివేదికపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ విజయ్ సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ నెల 1 నుంచి 21 వరకు 19.64 లక్షల కోవిడ్ పరీక్షలు నిర్వహించినట్లు ప్రభుత్వం నివేదికలో పేర్కొంది. 16.17 లక్షల ర్యాపిడ్ పరీక్షలు, 3.47 లక్షల ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు చేసినట్లు తెలిపింది. ఆర్‌టిపిసిఆర్ పరీక్షల సంఖ్య ఎప్పుడు పెంచుతారంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. కర్ఫ్యూ, ఎన్నికలు, ఔషధ విక్రయాల వంటి అంశాలపై పలు ప్రశ్నలు సంధించింది.

రాష్ట్రంలోని నిర్మల్, యాదాద్రి భువనగిరి, జగిత్యాల, మేడ్చల్, కామారెడ్డి, నిజామాబాద్, మంచిర్యాల జిల్లాల్లో ఆర్‌టిపిసిఆర్ పరీక్షలు పెంచాలని న్యాయస్థానం సూచించింది. ఆస్పత్రిలో చేరేందుకు ఆర్‌టిపిసిఆర్ రిపోర్టు కోసం ఒత్తిడి చేయొద్దని, లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆస్పత్రిలో చేర్చుకోవాలని స్పష్టం చేసింది. హోంక్వారంటైన్‌లో ఉన్నవారికి కమ్యూనిటీ కిచెన్ ద్వారా భోజనం అందించాలి, సాయం చేసేందుకు ముందుకొచ్చే వారితో నెట్‌వర్క్ ఏర్పాటు చేయాలని సూచించింది. కుంభమేళాకు హాజరైన వారు హోం క్వారంటైన్‌లో ఉండేలా చూడాలంది. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో పడకల వివరాలు ప్రదర్శించాలని ఆదేశించింది. వలస కూలీలు స్వస్థలాలకు వెళ్లకుండా ప్రభుత్వం భరోసా కల్పించాలని హైకోర్టు తెలిపింది.

ఆక్సిజన్, ఔషధాల కొరతపై నివేదిక సమర్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హైకోర్టు ఆదేశించింది. తెలంగాణకు తక్కువగా రెమ్‌డెసివిర్ ఇవ్వడంపై వివరణ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. మే 1 నుంచి వ్యాక్సినేషన్‌కు సంబంధించిన ప్రణాళిక తెలపాలని.. ఈ నెల 26లోగా పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

కరోనాతో 29 మంది మృతి



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి. గడిచిన 24 గంటల్లో రికార్డు స్థాయిలో కొత్తగా 6,206 కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ శుక్రవారం హెల్త్‌బులిటెన్‌లో తెలిపింది. 29 మంది కోవిడ్ బారినపడి ప్రాణాలు కోల్పోయారు. తాజాగా కరోనా నుంచి 3,052 మంది కోలుకున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52,726 యాక్టివ్ కేసులున్నాయని వైద్య, ఆరోగ్యశాఖ బులిటెన్‌లో తెలిపారు. గురువారం ఒకేరోజు 1,05,602 మందికి కోవిడ్ పరీక్షలు చేసినట్టు పేర్కొన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో రోజువారీ కేసులు వెయ్యి దాటాయి. 24 గంటల్లో 1,005 కరోనా కేసులు రికార్డయ్యాయని ఆరోగ్యశాఖ తెలిపింది. ఆ తర్వాత అత్యధికంగా మేడ్చల్‌లో 502, రంగారెడ్డి 373, నిజామాబాద్ 406, మహబూబ్‌నగర్ 271, జగిత్యాల 257, మంచిర్యాల 226, కామారెడ్డి 188 కొవిడ్ కేసులు నమోదయ్యాయి.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence
Laurus Labs Limited
CIN: L24239AP2005PLC047518
Registered Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam – 531021, Andhra Pradesh
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No.7, Banjara Hills, Hyderabad – 500 034, Telangana
Phone: +91 40 3980 4333; Fax: +91 40 3980 4320
Email: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

NOTICE

NOTICEis hereby given, pursuant to Regulation 29 and 47 of SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, that a meeting of the Board of Directors of the Company will be held on Thursday, April 29, 2021, inter-alia,

- to consider and approve the Audited Financial Results of the Company for the quarter and yearended March 31, 2021;
- to consider the proposal for payment of 3rdInterim Dividend for FY 2020-21and fixation of record date for determining the eligibility of shareholders (if approved).

Further the Notice is also available on the website of the Company at www.lauruslabs.com.

Place : Hyderabad
Date : April 22, 2021

By Order of the Board
For Laurus Labs Limited
Sd/- **G. Venkateswar Reddy**
Company Secretary

ఫారం ఎ
బహిరంగ ప్రకటన
(రెగ్యులేషన్ 6 ఆఫ్ ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రెసోల్యుషన్ ప్రాసెస్ ఫర్ కార్పోరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 క్రింద)
మెస్సర్స్ ఓర్మా మార్బల్ ప్యాలెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణదాతల శ్రద్ధ కొరకు
సంబంధిత వివరాలు

1.	కార్పోరేట్ రుణగ్రస్తుని పేరు	**మెస్సర్స్ ఓర్మా మార్బల్ ప్యాలెస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రైవేట్ లిమిటెడ్**
2.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క విలీనం తేది	18/11/1994
3.	అధికారం కార్పోరేట్ రుణగ్రస్తుడు క్రింద విలీనం/ నమోదు చేయబడింది	అర్ఓసి-ఎర్నాకులం
4.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క కార్పోరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐటెంటిఫికేషన్ నం.	U14101KL1994PTC008334
5.	కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) యొక్క చిరునామా	III 13 కొత్తకులనగర, తిస్సూర్ రోడ్, అంగమలి ఎర్నాకులం కెఎల్ 683572 ఐఎన్
6.	కార్పోరేట్ రుణగ్రస్తునికి సంబంధించి దివాలా ప్రారంభమైన తేది	09/04/2021(Order Received on 20/04/2021)
7.	దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేసే అంచనా తేది	17/10/2021
8.	వృత్తిసంబంధమైన తీర్మానం మధ్యంతరంగా వ్యవహరించే వృత్తిసంబంధమైన దివాలా యొక్క పేరు మరియు నమోదు సంఖ్య	**సిఏ జసీన్ జోస్** IBBI/IPA-001/IP-P00695/2017-2018/11225
9.	బోర్డ్‌తో నమోదుకాబడిన మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానం యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	జసీన్ జోసె పొనమట్టం మాదశ్రేరి మూకన్నూర్ పిఒ-683577 అనగంపలి, కేరళ, ఇండియా Email-Jasinjoseponnattam@gmail.com
10.	మధ్యంతర వృత్తిసంబంధమైన తీర్మానంతో ఉత్తర ప్రత్యుత్తరాలకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్	సిఏ జసీన్ జోస్ 5డి, స్కైలైన్ రివర్‌స్కేప్, తోట్టుముఘం అలువ, కేరళ-683101 Email-cajasinjose@gmail.com
11.	దావాలు దాఖలు చేయుటకు చివరి తేది	04/05/2021
12.	రుణదాతల తరగతులు, ఏవైనా, మధ్యంతర తీర్మానం వృత్తిసంబంధమైన వాటి ద్వారా తెలిసినవి, సెక్షన్ 21 యొక్క సబ్-సెక్షన్ (6ఎ) యొక్క క్లాస్ (బి) క్రింద	NIL
13.	క్లాస్‌లో రుణదాతల యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించి దివాలా నిపుణులుగా గుర్తించిన పేర్లు (ప్రతి తరగతి కొరకు మూడు పేర్లు)	వర్తించదు
14.	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరాలు లభ్యమయ్యేది:	Weblink https://www.ibbi.gov.in/home/downloads

09-04-2021న మెస్సర్స్ ఓర్మా మార్బల్ ప్యాలెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పోరేట్ ఇన్‌సాల్వెన్సీ రెజల్యూషన్ ప్రాసెస్ మొదలవ్వుటకు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ వారు నోటీసు ఇవ్వడమైనది.
మెస్సర్స్ ఓర్మా మార్బల్ ప్యాలెస్ ప్రైవేట్ లిమిటెడ్ రుణదాతలను ఇక్కడ పిలువడమేమనగా ఎంట్రీ నం.10కి ఎదురుగా ఉండి చిరునామాగా పేర్కొన్న ఇంటెరిమ్ రెజల్యూషన్ ప్రొఫిషనల్‌కు 04/05/2021న లేదా ముందే వారి దావాల రుజువులను దాఖలు చేయాలి.
ఆర్థిక రుణదాతలు కేవలం ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా దావాల రుజువు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలందరూ వారి దావాలను స్వయంగా, పోస్ట్ లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువు దాఖలు చేయవచ్చు.
ఒక క్లాస్‌కి చెందిన ఆర్థిక రుణదాత, ఎంట్రీ నం.12 ఎదురుగా జాబితా చేయబడి, ఫారం CAలో క్లాస్ యొక్క అధీకృత ప్రతినిధులుగా వ్యవహరించి ఎంట్రీ నం.13 ఎదురుగా త్రీ ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క నిర్ణయాన్ని తెలుపవచ్చు.
దావా యొక్క అసత్యపు లేదా తప్పుదారి పట్టించే రుజువులు దాఖలు చేస్తు జరిమానాలు విధించబడతాయి.
ఇంటెరిమ్ రెసోల్యూషన్ ప్రొఫెషనల్ పేరు మరియు సంతకం
సం/-
సిఏ జసీన్ జోస్ ఎఫ్‌సిఏ, సిపిఐ (యుఎస్ఏ), ఐపి, అర్‌వి
IBBI/IPA-001/IP-P00695/2017-2018/11225
తేది- 21/04/2021
ప్రదేశం- అలువ